డిగ్రీలో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలి



సమావేశంలో పాల్గొన్న కోదండరాం, హరగోపాల్, నందిని సిధారెడ్డి తదితరులు

పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలల్లో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలని, భాష క్రెడిట్ల సంఖ్యను తగ్గించాలన్న ఉన్నత విద్యా మండలి నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. మాతృభాషపై ఎందుకు అంత చులకన అని వారు ప్రశ్నించారు. డిగ్రీ భాష బోధన పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, కవి, రచయిత నందిని సిధారెడ్డి, తదితరులు మాట్లాడారు. విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా మూల్యాంకనం అవసరమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా విద్యా విధానాన్ని మార్చడం సరి అయిన పద్ధతి కాదని నందిని సిధారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రామాచారి, ప్రొఫెసర్ మాయాదేవి, డాక్టర్ నీరజ, ఆది రమేష్, కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన'

బర్కత్‌పుర, మే 31 (ఆంధ్రజ్యోతి): గాజాలో అమాయకులు, చిన్నారులు, మహిళలను ఇజ్రాయెల్ చంపేస్తూ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందని, దీనికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ మాజీ ఎంపీ అజీజ్‌పాషా, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పీపుల్స్ సాలిడారిటీ ఫర్ పాలస్తీనా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. యూఎన్‌వోతో పాటు ప్రపంచ దేశాలు స్పందించి పాలస్తీనీయులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించి పాలస్తీనీయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు సంఘాల నేతలు అబ్బాస్, మాథ్యూస్, ఉమర్ అహ్మద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

జైలు జీవితం ఖైదీల్లో మార్పు తెచ్చేలా ఉండాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): జైలు జీవితం ఖైదీలకు శిక్ష కాకుండా, వారిని మార్చడానికి సహాయపడే మార్గదర్శకంగా ఉండాలని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా సూచించారు. శనివారం చంచల్‌గూడలోని సీకా కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్ష, ప్రణాళిక, చొరవ ప్రాజెక్టును డీజీ ప్రారంభించారు. శిక్ష అనేది ఖైదీలకు పునరావాసం, సమాజంలో వారి పునఃనవీకరణకు మద్దతు ఇవ్వడానికి వ్యక్తిగతీకరించిన వ్యూహమని అన్నారు. జైలు సిబ్బంది, మనస్తత్వవేత్తలు, విద్యావేత్తలు ఖైదీలు సహకార ప్రయత్నాల ద్వారా శిక్ష ప్రణాళిక ఏర్పర్చుకోవడం కోసం డైనమిక్ ఫ్రేమ్ వర్క్ అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐజీ డాక్టర్ ఎం.ఆర్.అహ్మద్, ఐజీలు వై.రాజేష్, మురళీ బాబు, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని సీపీ అవినాశ్ మహంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు జరగనున్న పరీక్షల సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద ఎక్కువ మంది గూమిగూడి ఉండడం నిషేధమని, అదేవిధంగా 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు. ఈ నిబంధనలు 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సీపీ పేర్కొన్నారు.

నాలాల కబ్జాపై
హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో నాలాల కబ్జాను అరికట్టడంపై హైడ్రా దృష్టి సారించింది. ఈ మేరకు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. జూన్‌తో పాటు అవసరమైతే జూలైలో కూడా నాలాల సమస్యలపైనే ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ పరిధిలో నాలాల కబ్జాలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. నాలా ఆక్రమణకు గురైనట్టు రుజువు చేసే చిత్రాలు పాతవి, ప్రస్తుతానివి కూడా తీసుకొచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

'టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను నిలిపివేయాలి'

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొన్యాల మల్లికార్జున్‌రెడ్డి విద్యాశాఖను డిమాండ్ చేశారు. జీఓ 25ను తక్షణమే సవరించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి, పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించిన అధికారులు వాటి ఫలితాలు చూడకుండానే జూన్ 13 నాడే సర్దుబాటు అయిన టీచర్లు జాయిన్ కావాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం అనాలోచిత చర్యకు నిదర్శనమన్నారు. బడిబాట పూర్తయిన తర్వాత జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేయాల్సిన టీచర్ల సర్దుబాటును జూన్ 13 వరకే చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను భ్రష్టు పట్టించడమేనన్నారు.

'ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

గన్‌పార్క్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులను జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం నగరంలోని గన్‌పార్కు వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తొలి దశ ఉద్యమకారుల ఫోరం, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం హాజరై ఉద్యమకారులకు మద్దతు తెలిపి, వారి డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యమ నేతలు రామగిరి ప్రకాశ్, నగేశ్, చంద్రన్న ప్రసాద్, అంజలి, లావణ్య, సుజి, స్వరూపరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డ, బాలింత మృతి

● బాలానగర్ పీహెచ్‌సీలో ఘటన

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): బాలింత, ఆమెకు పుట్టిన బిడ్డ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కేపీహెచ్‌బీ ఫోర్త్‌ఫేజ్‌కు చెందిన సామ్యూల్, అరుణ (22) దంపతులు. వీరికి ఏడాది క్రితం వివాహమైంది. సామ్యూల్ ఆటో డ్రైవర్. నిండు గర్భిణిగా ఉన్న అరుణకు శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో ఆశా కార్యకర్తకు సమాచారం అందించడంతో వారు వెంటనే బాలానగర్ పీహెచ్‌సీకి తరలించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎంలు శనివారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో అరుణకు డెలివరీ చేయగా.. బాబుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం పుట్టిన బిడ్డ స్పందించడం లేదని, నిలోఫర్ ఆస్పత్రికి తరలించాలని ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బంది కుటుంబసభ్యులకు సూచించారు. వారు బాబును ఆస్పత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇదిలా ఉండగా, డెలివరీ అనంతరం ఉదయం 8 గంటల ప్రాంతంలో అరుణ పరిస్థితి కూడా విషమించడంతో ఆమెను బాలానగర్ పీహెచ్‌సీ సిబ్బంది సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కాగా, పీహెచ్‌సీ వైద్యుల నిర్లక్ష్యంతోనే అరుణ, ఆమెకు పుట్టిన బిడ్డ చనిపోయారంటూ బంధువులు ఆరోపించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆకాశన్నంటిన ఇళ్ల అద్దెలు..!

● అవస్థలు పడుతున్న చిరుద్యోగులు
● సగం జీతం అద్దెలకే పోతుందని ఆవేదన
● మరింత భారంగా విద్యుత్ చార్జిలు



మైండ్ స్పేస్ ఐటీ పార్కులోని కంపెనీల సమూహం

అల్లాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఇళ్ల కిరాయిలు భారీగా పెరిగిపోతున్నాయి. ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉండే ప్రాంతాలు మాత్రమే కాదు.. దూరంగా ఉన్న ప్రాంతాల్లోనూ అద్దెలు విపరీతంగా పెరిగాయి. ఇది చిరుద్యోగులకు శాపంగా మారింది. గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు విరివిగా వెలిశాయి. ఎక్కడెక్కడి నుంచో నగరానికి వలస వచ్చి హైటెక్‌సిటీ, గచ్చిబౌలిలోని ఐటీ కంపెనీల్లో సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ వర్కర్లుగా వేలాది మంది చిరుద్యోగులు పనిచేస్తున్నారు. వారంతా ఉండేది అద్దె ఇంట్లోనే. ఐటీ కారిడార్ కావడంతో ఈ ప్రాంతంలో ఇంటి అద్దెలకు భారీ డిమాండ్ పెరిగింది. అగ్గిపెట్టె లాంటి ఇంటికైనా నెలకు రూ.10వేలు చెల్లించాల్సి వస్తోంది. ఇక డబుల్ బెడ్ రూం కావాలంటే రూ.12-14వేలు చెల్లించాల్సి వస్తోందని చిరు ఉద్యోగులు వాపోతున్నారు.

అద్దెలు.. ఆకాశంలో

హైదరాబాద్‌లో రోజురోజుకు జనాభా పెరిగిపోతుంది. గచ్చిబౌలి, హైటెక్‌సిటీ, చందానగర్, మియాపూర్, మినీ టోక్యో నగరాన్ని తలపిస్తున్న పర్వత్‌నగర్, తులసినగర్, జనప్రియనగర్, వివేకానందనగర్, అల్లాపూర్‌లోని పలు కాలనీలలో ఇంటి అద్దెలు ఆకాశన్నంటుతున్నాయి. ఈ ప్రాంతాల్లో చిన్నచిన్న ప్లాట్లలోనే బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. గతంలో సంవత్సరానికి ఇంటి అద్దె 10శాతం పెంచేది. కానీ ఇంటి అద్దె డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని యజమానులు ఏకంగా 20-30శాతం పెంచేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఇంటి అద్దె కావాలంటే రూ.10-14వేలు వెచ్చించాల్సిందే. దీనికితోడు కరెంటు, నల్లా బిల్లులు అదనం. ఇవన్నీ చిరుద్యోగులకు ఇబ్బందిగా మారాయి. ప్రభుత్వం ఉపాధి కోసం వలస వచ్చిన వారి కోసం ఆవాస ప్రణాళిక ఏర్పాటు చేస్తే బాగుటుందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం క్వార్టర్స్ ఏర్పాటు చేయాలి



నాది వరంగల్ జిల్లా పర్వతగిరి. నేను ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాను. కుటుంబం పెద్దది కావడంతో సింగిల్ బెడ్‌రూం కిరాయి తీసుకున్నా. సగం జీతం ఇంటి అద్దెకే పోతుంది. ప్రభుత్వం ఒక ప్రణాళిక రచించి క్వార్టర్స్ లాంటివి ఏర్పాటు చేస్తే మా లాంటి ఎంతో మంది చిరు ఉద్యోగులకు సౌకర్యంగా ఉంటుంది.

- వీరన్న, చిరుఉద్యోగి, హైటెక్‌సిటీ

భారంగా ఉంది



సొంత ఊళ్లో ఇల్లు ఉన్నా పిల్లల చదువుల కోసం ఇక్కడ ఉండాల్సి వస్తోంది. ఇంతింత అద్దెలు కడుతూ జీవనం సాగించాలంటే భారంగా ఉంది. ప్రభుత్వం పెద్ద కంపెనీలకు రాయితీలు ఇచ్చినట్టే మాకు కూడా రాయితీలలో అద్దె ఇళ్లు సమకూర్చితే బాగుంటుంది.

- జీవన్, కార్పెంటర్, పర్వత్ నగర్



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
● పార్టీ నాయకులతో సమావేశం

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లికి చెందిన పార్టీ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వందేళ్ల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, కష్టపడి పనిచేసే వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● బాలాజీనగర్ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం పర్యటించారు. కాలనీలోని కల్వర్ట్‌ను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డీఈ శంకర్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, నాయకులు కుమార్, యాదయ్యగౌడ్, నవీన్, రాజేశ్, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..

ఆల్విన్‌కాలనీకి చెందిన నిఖితకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే కృష్ణారావు శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.

ధూమపానానికి దూరంగా ఉండాలి

● ఎమ్మెల్యేఆరెకపూడి గాంధీ



ధూమపానానికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయిస్తున్న బ్రహ్మకుమారీస్ సభ్యులు, పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): ధూమపానానికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని పీఏసీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఐశ్వర్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అవగాహన ర్యాలీని కూకట్‌పల్లి ఉపకమిషనర్ గంగాధర్‌తో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ధూమపానంతో క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, సంతాన సమస్యలు, గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ధూమపానం వల్ల కలిగే అనర్థాలను ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ రావు, బ్రహ్మకుమారీస్ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్తున్న జర్నలిస్టులు

టీజేఎఫ్ వేడుకలకు తరలివెళ్లిన జర్నలిస్టులు

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని నగరంలోని జలవిహార్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి కూకట్‌పల్లి జోన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దయాసాగర్, జర్నలిస్టులు సదా మహేశ్, భాస్కర్‌చారి, కైలాశ్, హరికృష్ణ, మహేందర్‌నాయక్, రహిమాన్, హరికుమార్, బలరాం, రాజుయాదవ్ పాల్గొన్నారు.

ప్రిజం పబ్‌లో గొడవ..
ఇన్‌స్టాలో సినీ నటి పోస్ట్ వైరల్

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఉన్న ప్రిజం పబ్‌లో టాలీవుడ్ నటి కల్పికకు, పబ్ నిర్వాహకులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. కల్పిక తన స్నేహితులతో కలిసి బర్త్‌డే వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం రాత్రి ప్రిజం పబ్‌కు వెళ్లింది. పబ్ క్లోజ్ చేసే సమయంలో కేక్ విషయంలో నిర్వాహకులకు, కల్పికకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తనపై పబ్ నిర్వాహకులు బూతులతో రెచ్చిపోయారని, తనను డ్రగ్గిస్టు అంటూ అవమానకరంగా మాట్లాడారని కల్పిక ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు పబ్‌కు వచ్చినా తనకు ఎలాంటి సహకారం అందించలేదని, ఎలాంటి రక్షణ కల్పించలేదని ఆమె ఆరోపించారు. నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నా.. ఏమీ మాట్లాడకుండా పోలీసులు నిర్వాహకులకు వత్తాసు పలికారని ఆమె మండిపడ్డారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్



కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

సీసీరోడ్లను నాణ్యతతో చేపట్టాలి

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని హైదర్‌నగర్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఇంద్రహిల్స్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ఏఈ శ్రావణితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని, వీలైనంత త్వరగా ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తేవాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, కాలనీ అధ్యక్షుడు వెంకట్‌నాయక్, రామారావు, మోహన్‌రావు, రంజిత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

● హైదర్‌నగర్ డివిజన్ వెస్ట్రన్‌హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డును నార్నె శ్రీనివాసరావు జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సీసీ రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని కార్పొరేటర్ చెప్పారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు తులసినగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

అల్లాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ తులసి నగర్ సంక్షేమ సంఘానికి ఆదివారం ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 450 పైచిలుకు సభ్యులున్న ఈ సంక్షేమ సంఘానికి ప్రధానంగా ఇద్దరు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. సూర్యుని గుర్తు మీద జి.సూర్యచంద్ర బరిలో ఉండగా, నల్లా గుర్తుపై అంకిత్ సింగ్ పోటీలో పాల్గొంటున్నారు. ఇరువురు అభ్యర్థులు కొద్ది రోజులుగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, తదనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సతీశ్‌గౌడ్

బస్సు సర్వీసును పునరుద్ధరించండి

● కాంగ్రెస్ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు సతీశ్‌గౌడ్

అల్లాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్‌లోని మోతీనగర్, కబీర్ నగర్‌ల్లో బస్ షెల్టర్ నిర్మించడంతో పాటు బోరబండ నుంచి వరంగల్ జిల్లా తొర్రూర్‌కు బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు బొమ్మగాని సతీశ్‌గౌడ్ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం కూకట్‌పల్లి ఏ బ్లాక్ మాజీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్రతో కలిసి ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యను పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ మార్కెట్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



పదవీ విరమణ పొందిన ఉద్యోగులతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ సహజం

● సీపీలు అవినాశ్ మహంతి, సీవీ ఆనంద్, సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ సహజమని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను వారు శనివారం సన్మానించారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన ప్రయోజన పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో సంతోషంగా గడుపుతూనే సమాజానికి తమ వంతు సేవలను అందించాలని కోరారు. సుదీర్ఘకాలం పోలీస్‌శాఖలో వారు అందించిన సేవలు మరులేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు అహల్యాబాయి జయంతి వేడుకలు

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): అహల్యాబాయి 300వ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహిస్తున్నట్టు బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం బాబు జగ్జీవన్‌రాం విగ్రహం నుంచి అహల్యాబాయి శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్, పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, మాధవి, జయశ్రీ, మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డా. మల్లారెడ్డి, ఇతరులు పాల్గొంటారని అన్నారు.

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు శనివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమ:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు:సాయంత్రం 17:36

డిగ్రీలో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలి



సమావేశంలో పాల్గొన్న కోదండరాం, హరగోపాల్, నందిని సిధారెడ్డి తదితరులు

పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలల్లో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలని, భాష క్రెడిట్ల సంఖ్యను తగ్గించాలన్న ఉన్నత విద్యా మండలి నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. మాతృభాషపై ఎందుకు అంత చులకన అని వారు ప్రశ్నించారు. డిగ్రీ భాష బోధన పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, కవి, రచయిత నందిని సిధారెడ్డి, తదితరులు మాట్లాడారు. విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా మూల్యాంకనం అవసరమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా విద్యా విధానాన్ని మార్చడం సరి అయిన పద్ధతి కాదని నందిని సిధారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రామాచారి, ప్రొఫెసర్ మాయాదేవి, డాక్టర్ నీరజ, ఆది రమేష్‌కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన'

బర్కత్‌పుర, మే 31 (ఆంధ్రజ్యోతి): గాజాలో అమాయకులు, చిన్నారులు, మహిళలను ఇజ్రాయెల్ చంపేస్తూ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందని, దీనికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ మాజీ ఎంపీ అజీజ్‌పాషా, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో పీపుల్స్ సాలిడారిటీ ఫర్ పాలస్తీనా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. యూఎన్‌వోతో పాటు ప్రపంచ దేశాలు స్పందించి పాలస్తీనీయులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించి పాలస్తీనీయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలుసంఘాల నేతలు అబ్బాస్, మాథ్యూస్, ఉమర్ అహ్మద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

జైలు జీవితం ఖైదీల్లో మార్పు తెచ్చేలా ఉండాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): జైలు జీవితం ఖైదీలకు శిక్ష కాకుండా, వారిని మార్చడానికి సహాయ పడే మార్గదర్శకంగా ఉండాలని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా సూచించారు. శనివారం చంచల్‌గూడలోని సీకా కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్ష, ప్రణాళిక, చొరవ ప్రాజెక్టును డీజీ ప్రారంభించారు. శిక్ష అనేది ఖైదీలకు పునరావాసం, సమాజంలో వారి పునః నవీకరణకు మద్దతు ఇవ్వడానికి వ్యక్తిగతీకరించిన వ్యూహమని అన్నారు. జైలు సిబ్బంది, మనస్తత్వవేత్తలు, విద్యావేత్తలు ఖైదీలు సహకార ప్రయత్నాల ద్వారా శిక్ష ప్రణాళిక ఏర్పర్చుకోవడం కోసం డైనమిక్ ఫ్రేమ్ వర్క్ అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐజీ డాక్టర్ ఎం.ఆర్.అహ్మద్, ఐజీలు వై.రాజేష్, మురళీ బాబు, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు నిబంధనలు అమల్లో ఉంటాయని సీపీ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు జరుగనున్న పరీక్షల సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద ఎక్కువ మంది గూమిగూడి ఉండడం నిషేధమని, అదేవిధంగా 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లు, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు. ఈ నిబంధనలు 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సీపీ పేర్కొన్నారు.

నాలాల కబ్జాపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో నాలాల కబ్జాను అరికట్టడంపై హైడ్రా దృష్టి సారించింది. ఈ మేరకు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. జూన్‌తో పాటు అవసరమైతే జూలైలో కూడా నాలాల సమస్యలపైనే ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఓఆర్‌ఆర్ పరిధిలో నాలాల కబ్జాలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. నాలా ఆక్రమణకు గురైనట్టు రుజువు చేసే చిత్రాలు పాతవి, ప్రస్తుతానివి కూడా తీసుకొచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

'టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను నిలిపివేయాలి'

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొన్యాల మల్లికార్జున్‌రెడ్డి విద్యాశాఖను డిమాండ్ చేశారు. జీఓ 25ను తక్షణమే సవరించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి, పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించిన అధికారులు వాటి ఫలితాలు చూడకుండానే జూన్ 13 నాడే సర్దుబాటు అయిన టీచర్లు జాయిన్ కావాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం అనాలోచిత చర్యకు నిదర్శనమన్నారు. బడిబాట పూర్తయిన తర్వాత జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేయాల్సిన టీచర్ల సర్దుబాటును జూన్ 13 వరకే చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను భ్రష్టు పట్టించడమేనన్నారు.

'ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

గన్‌పార్క్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులను జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం నగరంలోని గన్‌పార్కు వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తొలి దశ ఉద్యమకారుల ఫోరం, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం హాజరై ఉద్యమకారులకు మద్దతు తెలిపి, వారి డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యమ నేతలు రామగిరి ప్రకాశ్, నగేశ్, చంద్రన్న ప్రసాద్, అంజలి, లావణ్య, సుజి, స్వరూపరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డ, బాలింత మృతి

● బాలానగర్ పీహెచ్‌సీలో ఘటన

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): బాలింత, ఆమెకు పుట్టిన బిడ్డ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కేపీహెచ్‌బీ ఫోర్త్‌ఫేజ్‌కు చెందిన సామ్యూల్, అరుణ (22) దంపతులు. వీరికి ఏడాది క్రితం వివాహమైంది. సామ్యూల్ ఆటో డ్రైవర్. నిండు గర్భిణిగా ఉన్న అరుణకు శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో ఆశా కార్యకర్తకు సమాచారం అందించడంతో వారు వెంటనే బాలానగర్ పీహెచ్‌సీకి తరలించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎంలు శనివారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో అరుణకు డెలివరీ చేయగా.. బాబుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం పుట్టిన బిడ్డ స్పందించడం లేదని, నిలోఫర్ ఆస్పత్రికి తరలించాలని ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బంది కుటుంబసభ్యులకు సూచించారు. వారు బాబును ఆస్పత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇదిలా ఉండగా, డెలివరీ అనంతరం ఉదయం 8 గంటల ప్రాంతంలో అరుణ పరిస్థితి కూడా విషమించడంతో ఆమెను బాలానగర్ పీహెచ్‌సీ సిబ్బంది సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కాగా, పీహెచ్‌సీ వైద్యుల నిర్లక్ష్యంతోనే అరుణ, ఆమెకు పుట్టిన బిడ్డ చనిపోయారంటూ బంధువులు ఆరోపించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమార్కుల చెరలో
గోపనపల్లి చెరువు

● రూ.కోట్లు విలువ చేసే స్థలంలో అక్రమ నిర్మాణాలు
● చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
● హైడ్రా దృష్టి సారించాలని కోరుతున్న స్థానికులు



ఇరిగేషన్ అధికారులు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్(ఫైల్)



వాకింగ్ ట్రాక్‌ను తొలగించి నిర్మించిన ప్రహరీ(ఫైల్)

రాయదుర్గం, మే 31(ఆంధ్రజ్యోతి): గోపనపల్లి చిన్న పెద్ద చెరువు శిఖం స్థలంలో సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. నిత్యం ఈ ప్రాంతంలో రూ.కోట్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతోంది. ఇక్కడ ప్లాట్లు కొని ఎలాంటి అనుమతులు లేకుండానే 6, 7 అంతస్తుల భవనాలు నిర్మించుకునే వీలు ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుంది. బిల్డర్ల కనుసన్నల్లో రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పనిచేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడ బిల్డర్లు ఎలాంటి నిర్మాణం చేపట్టినా జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు స్వయంగా వచ్చి పనులను పరిశీలించి వెళ్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విధంగా అధికారులు భూకబ్జాలను, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

పెద్ద ఎత్తున కబ్జాలు

గోపనపల్లి తండా ప్రాంతం నానక్‌రామ్‌గూడ ఐటీ జోన్‌కు దగ్గరగా ఉండటంతో ఈ ప్రాంతంలో హాస్టళ్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. దీంతో బిల్డర్ల కన్ను గోపనపల్లి తండాను ఆనుకొని ఉన్న చిన్న పెద్ద చెరువు శిఖం స్థలంపై పడింది. దీంతో ఈ ప్రాంతంలో చెరువు శిఖం స్థలాన్ని ఎవరికీ వీలైనంతగా వారు కబ్జా చేసి విక్రయిస్తున్నారు. సుమారు 10 ఎకరాల వరకు గబ్బాకు గురైందని స్థానికులు చెబుతున్నారు. దీంతో పాటు చెరువుకు ఆనుకొని ఉన్న సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సైతం కబ్జాదారులు కబలించారనే ఆరోపణలు ఉన్నాయి.

నిర్లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ

చెరువులను కాపాడాల్సిన హైడ్రా అధికారులు గోపనపల్లి చెరువు శిఖం కబ్జాలపై దృష్టి సారించకుండా ఉండేందుకు పక్కా ప్రణాళికతో వ్యవహారం కొనసాగిస్తున్నారు. చెరువు స్థలంలో చేపట్టే నిర్మాణాలకు జీహెచ్‌ఎంసీ అన్ని విధాలుగా సహకారం అందించడంతోనే ఇలాంటి పరిస్థితి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ భవనాలకు ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లు రాత్రికిరాత్రే వచ్చేస్తున్నాయి. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ హైడ్రా అధికారులు చెరువు శిఖం స్థలం కబ్జాపై దృష్టి సారించాలని స్థానికులు, పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

పట్టించుకోని అధికారులు

ఐదేళ్ల క్రితం చెరువు శిఖం స్థలాన్ని కాపాడేందుకు అప్పటి ఇరిగేషన్ అధికారులు చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా కబ్జాకు గురైన స్థలాన్ని వదిలేసి మిగిలిన స్థలానికి ఫెన్సింగ్ వేసి వాకింగ్ ట్రాక్ నిర్మించారు. అయితే అధికారులు పగలంతా ఫెన్సింగ్ వేస్తే రాత్రి సమయంలో కబ్జాదారులు ఫెన్సింగ్‌ను తొలగించి వాకింగ్ ట్రాక్ కోసం వేసిన రోడ్డుతో సహా తమ ప్లాటులోకి కలుపుకొని రాత్రికి రాత్రి ప్రహరీ గోడలను నిర్మించుకున్నారు. అధికారులు కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వీలు ఉన్నప్పటికీ అలాంటి చర్యలకు ఉపక్రమించకుండా కాలయాపన చేశారు. దీంతో ఎంతో విలువైన ప్రభుత్వ భూమి, చెరువు శిఖం కబ్జాకు గురైంది.



చెరువు శిఖం స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలు



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ శ్రీనివాసకుమార్ తదితరులు

ధూమపానంతో అనారోగ్య సమస్యలు

చందానగర్, మే 31(ఆంధ్రజ్యోతి): ధూమపానంతో యువత అనారోగ్యాలకు గురవుతున్నారని మియాపూర్ ఏసీపీ శ్రీనివాసకుమార్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన కోసం రూపొందించిన పోస్టర్‌ను సంస్థ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ.. ధూమపానంతో గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఉదరకోశ క్యాన్సర్‌తో పాటు క్షయ, దంతక్షయం. అల్సర్లు, గ్యాస్ ట్రబుల్ వంటి అనేక సమస్యలు వస్తాయన్నారు. పొగాకులో ఉండే నికోటిన్ కారణంగా పక్షవాతం, జీర్ణ సమస్యలు, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి తీవ్ర సమస్యలు ఎదురవుతాయన్నారు. యువత పొగాకు ఉత్పత్తుల వినియోగానికి అలవాటుపడి బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో సభ్యులు జనార్దన్, పాలేం శ్రీనివాస్, అమ్మయ్య చౌదరి, ప్రేమ్‌సింగ్, శివరామకృష్ణ, సదానంద్‌యాదవ్ పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో..

గచ్చిబౌలి, మే 31(ఆంధ్రజ్యోతి): పొగాకు ఉత్పత్తుల వినియోగం అనేక అనర్థాలకు దారితీస్తుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని శేరిలింగంపల్లిలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.

సీసీ రోడ్లు నిర్మించండి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి, మే 31(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేయాలని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్‌కు వినతిపత్రం అందజేశారు. గచ్చిబౌలి, నల్లగండ్ల, నేతాజీనగర్, గోపనపల్లి, నానక్‌రాంగూడ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేయాలని కోరారు. డివిజన్ పరిధిలోని జనాభాను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

నానక్‌రాంగూడలో పర్యటన

రాయదుర్గం, మే 31(ఆంధ్రజ్యోతి): కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి శనివారం గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాంగూడలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్డు పనులు పూర్తిచేయాలని స్థానికులు కార్పొరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు

ఆలయ గాలిగోపురం పనులు ప్రారంభం

గచ్చిబౌలి, మే 31(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా కాలనీ రామాలయంలో ఉత్తర భాగం గాలిగోపురం పనులు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు పవన్‌కుమార్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సినీ నటి, పబ్ నిర్వాహకుల మధ్య గొడవ

● సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో



గొడవ జరిగిన సమయంలో వీడియో తీస్తున్న నటి కల్పిక

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఉన్న ప్రిజమ్ పబ్‌లో టాలీవుడ్ నటి కల్పికకు, పబ్ నిర్వాహకులకు మధ్య వాగ్వాదం జరిగిన ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కల్పిక తన స్నేహితులతో కలిసి బర్త్‌డే వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం రాత్రి ప్రిజమ్ పబ్‌కు వెళ్లింది. అయితే పబ్ క్లోజ్ చేసే సమయంలో బర్త్‌డే కేక్ విషయంలో నిర్వాహకులకు, కల్పికకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అది కాస్తా పెద్దదిగా మారింది. ఈ క్రమంలో తనపై పబ్ నిర్వాహకులు బూతులతో రెచ్చిపోయారని, తనను డ్రగ్గిస్టు అంటూ అవమానకరంగా మాట్లాడారని కల్పిక ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు పబ్‌కు వచ్చి ఎలాంటి సహకారం అందించలేదని, తమకు ఎలాంటి రక్షణ కల్పించలేదని ఆరోపించారు. నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నా.. ఏమీ మాట్లాడకుండా నిర్వాహకులకు వత్తాసు పలికారని ఆమె మండిపడ్డారు. పబ్‌లో జరిగిన వాగ్వాదం మొత్తం ఆమె ఇన్‌స్టాలో లైవ్‌లో ఇచ్చారు. దాంతో గొడవకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



ఉద్యోగులను సన్మానించిన సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ

పదవీ విరమణ సన్మానం

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న 6 మంది ఉద్యోగులు శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ ఉద్యోగులను సన్మానించి, వారికి ప్రభుత్వ నుంచి రావాల్సిన ప్రయోజనాల పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూనే సమాజానికి తమ వంతు సేవలను అందించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారిలో కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న ఎం.రవీందర్ రెడ్డి, సూరారం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న జి.కుమారస్వామి, మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న ఎం.మక్బూల్ పాషా, సీఏఆర్‌లో ఏఆర్‌ఎస్‌ఐగా పనిచేస్తున్న జి.ప్రతాప్‌రెడ్డి, సీఏఆర్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బి.వెంకట సత్యనారాయణ, మరో హెడ్ కానిస్టేబుల్ బి.వెంకన్న ఉన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, మే 31(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఇంద్రహిల్స్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఏఈ శ్రావణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, కాలనీ అధ్యక్షుడు వెంకట్‌నాయక్, రామారావు, మోహన్‌రావు, రంజిత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట కాలనీలో..

హైదర్‌నగర్, మే 31(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ వెస్ట్రన్‌హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అడ్డగుట్ట కాలనీ ఐసీఐసీఐ బ్యాంకు వద్ద నిత్యం నీళ్లు నిలబడి రోడ్డు గుంతలు పడిందన్నారు. పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జర్నలిస్టులు

టీజేఎఫ్ రజతోత్సవ సభకు తరలిన జర్నలిస్టులు

చందానగర్, మే 31(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జర్నలిస్టుల ఫోరం(టీజేఎఫ్) రజతోత్సవ సభ ట్యాంక్‌బండ్ జలవిహార్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి జర్నలిస్టులు తరలివెళ్లారు. అంతకుముందు చందానగర్ పీజేఆర్ స్టేడియంలో శేరిలింగంపల్లి టీజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు రమేష్‌సాగర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకై నిరంతరం యూనియన్ కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం విశేష కృషి చేసిందన్నారు.రాబోయే కాలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర, జిల్లా నాయకులు ఉప్పరి శేఖర్‌సాగర్, విఠల్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌యాదవ్, వినయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

గచ్చిబౌలి, మే 31(ఆంధ్రజ్యోతి): నేతాజీనగర్‌లోని సాయిబాబా ఆలయం 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్రచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సమైక్య సంఘం అధ్యక్షుడు రాంచందర్‌యాదవ్ హాజరయ్యారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్

● ఒకరి మృతి.. మరొకరికి గాయాలు

రాయదుర్గం, మే 31(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందగా, మరొకరికి గాయాలైన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం గచ్చిబౌలి నుంచి బీరంగూడ వైపు వెళ్తున్న టిప్పర్ ట్రిపుల్‌ఐటీ జంక్షన్ వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న వారిలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

మియాపూర్, మే 31(ఆంధ్రజ్యోతి): అన్ని కాలనీల్లో విధి దీపాల సమస్యను పరిష్కరిస్తామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లో శనివారం రాత్రి విద్యుత్ అధికారులతో కలిసి విధి దీపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో విద్యుత్ దీపాల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన విద్యుత్ అధికారులను కోరారు.

మతిస్థిమితం లేని వృద్ధురాలిపై ఫిర్యాదు



రాయదుర్గం, మే 31(ఆంధ్రజ్యోతి): టెలికాంనగర్, గచ్చిబౌలి ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న 75-80 ఏళ్ల వృద్ధురాలిపై స్థానికులు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వృద్ధురాలు తన కుటుంబ సభ్యుల వివరాలు చెప్పలేకపోతోందని, పాలకొల్లు అనే మాట మాత్రమే అంటుందని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిస్తే రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

డిగ్రీలో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలి



సమావేశంలో పాల్గొన్న కోదండరాం, హరగోపాల్, నందిని సిధారెడ్డి తదితరులు

పంజాగుట్ట, మే 31 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలల్లో భాష బోధన పూర్తి స్థాయిలో కొనసాగించాలని, భాష క్రెడిట్ల సంఖ్యను తగ్గించాలన్న ఉన్నత విద్యా మండలి నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. మాతృభాషపై ఎందుకు అంత చులకన అని వారు ప్రశ్నించారు. డిగ్రీ భాష బోధన పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, కవి, రచయిత నందిని సిధారెడ్డి, తదితరులు మాట్లాడారు. విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా మూల్యాంకనం అవసరమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా విద్యా విధానాన్ని మార్చడం సరి అయిన పద్ధతి కాదని నందిని సిధారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రామాచారి, ప్రొఫెసర్ మాయాదేవి, డాక్టర్ నీరజ, ఆది రమేష్, కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన'

బర్కత్‌పుర, మే 31 (ఆంధ్రజ్యోతి): గాజాలో అమాయకులు, చిన్నారులు, మహిళలను ఇజ్రాయెల్ చంపేస్తూ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందని, దీనికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ మాజీ ఎంపీ ఆజీజ్‌పాషా, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో పీపుల్స్ సాలిడారిటీ ఫర్ పాలస్తీనా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. యూఎన్‌వోతో పాటు ప్రపంచ దేశాలు స్పందించి పాలస్తీనీయులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించి పాలస్తీనీయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలుసంఘాల నేతలు అబ్బాస్, మాథ్యూస్, ఉమర్ ఆహ్మద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

జైలు జీవితం ఖైదీల్లో మార్పు తెచ్చేలా ఉండాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): జైలు జీవితం ఖైదీలకు శిక్ష కాకుండా, వారిని మార్చడానికి సహాయపడే మార్గదర్శకంగా ఉండాలని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా సూచించారు. శనివారం చంచల్‌గూడలోని సీకా కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్ష, ప్రణాళిక, చొరవ ప్రాజెక్టును డీజీ ప్రారంభించారు. శిక్ష అనేది ఖైదీలకు పునరావాసం, సమాజంలో వారి పునఃనవీకరణకు మద్దతు ఇవ్వడానికి వ్యక్తిగతీకరించిన వ్యూహమని అన్నారు. జైలు సిబ్బంది, మనస్తత్వవేత్తలు, విద్యావేత్తలు ఖైదీలు సహకార ప్రయత్నాల ద్వారా శిక్ష ప్రణాళిక ఏర్పర్చుకోవడం కోసం డైనమిక్ ఫ్రేమ్ వర్క్ అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐజీ డాక్టర్ ఎం.ఆర్.అహ్మద్, ఐజీలు వై.రాజేష్, మురళీబాబు, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు నిబంధనలు అమల్లో ఉంటాయని సీపీ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు జరుగనున్న పరీక్షల సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద ఎక్కువ మంది గూమిగూడి ఉండడం నిషేధమని, అదేవిధంగా 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లు, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు. ఈ నిబంధనలు 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సీపీ పేర్కొన్నారు.

నాలాల కబ్జాపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో నాలాల కబ్జాను అరికట్టడంపై హైడ్రా దృష్టి సారించింది. ఈ మేరకు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. జూన్‌తో పాటు అవసరమైతే జూలైలో కూడా నాలాల సమస్యలపైనే ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ పరిధిలో నాలాల కబ్జాలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. నాలా ఆక్రమణకు గురైనట్టు రుజువు చేసే చిత్రాలు పాతవి, ప్రస్తుతానివి కూడా తీసుకొచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

'టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను నిలిపివేయాలి'

హైదరాబాద్ సిటీ, మే 31(ఆంధ్రజ్యోతి): టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొన్యాల మల్లికార్జున్‌రెడ్డి విద్యాశాఖను డిమాండ్ చేశారు. జీఓ 25ను తక్షణమే సవరించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి, పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించిన అధికారులు వాటి ఫలితాలు చూడకుండానే జూన్ 13 నాడే సర్దుబాటు అయిన టీచర్లు జాయిన్ కావాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం అనాలోచిత చర్యకు నిదర్శనమన్నారు. బడిబాట పూర్తయిన తర్వాత జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేయాల్సిన టీచర్ల సర్దుబాటును జూన్ 13 వరకే చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను భ్రష్టు పట్టించడమేనన్నారు.

'ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

గన్‌పార్క్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులను జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం నగరంలోని గన్‌పార్కు వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తొలి దశ ఉద్యమకారుల ఫోరం, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం హాజరై ఉద్యమకారులకు మద్దతు తెలిపి, వారి డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యమ నేతలు రామగిరి ప్రకాశ్, నగేశ్, చంద్రన్న ప్రసాద్, అంజలి, లావణ్య, సుజి, స్వరూపరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే పుట్టిన బిడ్డ, బాలింత మృతి

● బాలానగర్ పీహెచ్‌సీలో ఘటన

హైదర్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): బాలింత, ఆమెకు పుట్టిన బిడ్డ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కేపీహెచ్‌బీ ఫోర్త్‌ఫేజ్‌కు చెందిన సామ్యూల్, అరుణ (22) దంపతులు. వీరికి ఏడాది క్రితం వివాహమైంది. సామ్యూల్ ఆటో డ్రైవర్. నిండు గర్భిణిగా ఉన్న అరుణకు శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో ఆశా కార్యకర్తకు సమాచారం అందించడంతో వారు వెంటనే బాలానగర్ పీహెచ్‌సీకి తరలించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎంలు శనివారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో అరుణకు డెలివరీ చేయగా.. బాబుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం పుట్టిన బిడ్డ స్పందించడం లేదని, నిలోఫర్ ఆస్పత్రికి తరలించాలని ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బంది కుటుంబసభ్యులకు సూచించారు. వారు బాబును ఆస్పత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇదిలా ఉండగా, డెలివరీ అనంతరం ఉదయం 8 గంటల ప్రాంతంలో అరుణ పరిస్థితి కూడా విషమించడంతో ఆమెను బాలానగర్ పీహెచ్‌సీ సిబ్బంది సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కాగా, పీహెచ్‌సీ వైద్యుల నిర్లక్ష్యంతోనే అరుణ, ఆమెకు పుట్టిన బిడ్డ చనిపోయారంటూ బంధువులు ఆరోపించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

● ఫాక్స్‌సాగర్‌లో కబ్జాలను తొలగించండి
● అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశం



ఫాక్స్‌సాగర్‌ను సందర్శించి, మ్యాప్‌ను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్

జీడిమెట్ల, మే31 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, చెరువుల పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పర్యటించారు. జీడిమెట్ల ఫాక్స్‌సాగర్‌ను పరిశీలించారు. చెరువు పరిస్థితిని చూసి ఇరిగేషన్ అధికారులపై మండిపడ్డారు. చెరువు నుంచి నీరంతా బయటకు పోవడాన్ని గమనించిన ఆయన.. ఎందుకు నీరు అలా పోతున్నదని ప్రశ్నించారు. తూముకు లీక్ ఉందని, దానిని అరికట్టడం సాధ్యం కావడం లేదని ఇరిగేషన్ అధికారులు సమాధానం చెప్పారు. అదే విధంగా ఫాక్స్‌సాగర్ కట్టకింద రామిరెడ్డినగర్ నుంచి సుచిత్ర వరకు నిర్మించనున్న 100 ఫీట్ల రోడ్డును పరిశీలించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఎందుకు పనులు ప్రారంభించలేదని అధికారులను ప్రశ్నించారు. వెంటనే ఈ రోడ్డు పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం పైప్‌లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జి నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించారు. బ్రిడ్జి పనులను తక్షణమే చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పక్కనే కబ్జా అవుతున్న నాలాను కూడా పరిశీలించారు. కబ్జాల నివారణకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఫాక్స్‌సాగర్‌లో కబ్జాలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్, ఎస్ఈ చిన్నారెడ్డి, కుత్బుల్లాపూర్ ఉపకమిషనర్ వి.నర్సింహ, ఈఈ గణేష్, ఇరిగేషన్ డీఈ నరేందర్, రిటైర్డ్ ఏఈ రామారావు పాల్గొన్నారు.

మీడియాతో దురుసు ప్రవర్తన

జీడిమెట్ల ఫాక్స్ సాగర్‌లో సాగుతున్న అక్రమ నిర్మాణాలు, నాలా కబ్జాలపై కుత్బుల్లాపూర్‌లో కొందరు మీడియా సిబ్బంది జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చేందుకు యత్నించగా వారితో ఇరిగేషన్ అధికారులు దురుసుగా ప్రవర్తించారు. ఫోన్లు గుంజుకుని విసిరేశారు. పదేళ్ల క్రితం రిటైర్ అయిన ఏఈ రామారావు ఏ విధంగా విధులకు హాజరవుతారని ఈ సందర్భంగా మీడియా సిబ్బంది ప్రశ్నించారు.



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీలను అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ అండ

షాపూర్‌నగర్, మే 31(ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి కొండంత అండగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజవకర్గానికి చెందిన బి.విజయలక్ష్మి, ఎర్రబెల్లి సుష్మల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి రూ.60 వేల చొప్పున ఆర్థిక సహాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీ పత్రాలను ఆయన శనివారం షాపూర్ నగర్‌లో తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పలు సమస్యలపై ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోరా?



శివాలయంనగర్‌లో ప్రమాదకరంగా ఉన్న ఫ్యూజ్‌బాక్స్

హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి: జీడిమెట్ల శివాలయంనగర్‌లో ఓ వైన్స్ ముందు ఫ్యూజ్‌బాక్స్ కేబుల్‌పై రబ్బర్ కాలిపోయి ప్రమాదకరంగా ఉన్నా విద్యుత్‌శాఖ సిబ్బంది పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. అసలే వర్షాకాలం.. వాన పడుతున్న సమయంలో ఎవరైనా పొరపాటున ఆ ఫ్యూజ్‌బాక్స్ కింది భాగాన్ని తాకితే భారీ ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీజీఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు ప్రమాదం జరగకముందే ఫ్యూజ్ బాక్స్ కేబుళ్లను మార్చాలని స్థానికులు విద్యుత్‌శాఖ అధికారులను కోరుతున్నారు.



భూమిరెడ్డినగర్‌లో వేలాడుతున్న కేబుళ్లు



వివేకానందనగర్‌లో..



శివారెడ్డినగర్‌లో..

ప్రమాదభరితంగా కేబుల్ వైర్లు

కుత్బుల్లాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వేలాడుతున్న కేబుల్ తీగలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ప్రతి వీధిలోని విద్యుత్ స్తంభాల నుంచి ఇళ్లలోకి వెళ్లే తీగలు కిందికి వేలాడుతూ వచ్చిపోయే వాహనదారులు, పాదచారులకు తాకుతున్నాయి. అవి విద్యుత్ తీగలేమో అని కొందరు భయాందోళనకు గురవుతున్నారు. పిట్ట గూడుల్లా మారి విద్యుత్ తీగలేవో.. కేబుల్ తీగలేవో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. ప్రధానంగా వివేకానందనగర్, శివారెడ్డినగర్, భూమిరెడ్డినగర్, సాయినగర్, గణేష్‌నగర్, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో ఈ తీగలు అధికంగా ఉన్నాయి. ఇటీవల ఓ వాహనదారుడు గణేష్‌నగర్‌లో వేలాడిన తీగను తాకి కింద పడిపోయాడని, అయితే, వాహన వేగం తక్కువగా ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డాడని స్థానికులు తెలిపారు. వేలాడుతున్న తీగలను సరిచేసి ప్రమాదాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



గొడవ జరిగిన సమయంలో వీడియో తీస్తున్న నటి కల్పిక

ప్రిజం పబ్‌లో గొడవ.. ఇన్‌స్టాలో సినీ నటి పోస్ట్ వైరల్

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఉన్న ప్రిజం పబ్‌లో టాలీవుడ్ నటి కల్పికకు, పబ్ నిర్వాహకులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. కల్పిక తన స్నేహితులతో కలిసి బర్త్‌డే వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం రాత్రి ప్రిజం పబ్‌కు వెళ్లింది. పబ్ క్లోజ్ చేసే సమయంలో కేక్ విషయంలో నిర్వాహకులకు, కల్పికకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తనపై పబ్ నిర్వాహకులు బూతులతో రెచ్చిపోయారని, తనను డ్రగ్గిస్టు అంటూ అవమానకరంగా మాట్లాడారని కల్పిక ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు పబ్‌కు వచ్చినా తనకు ఎలాంటి సహకారం అందించలేదని, ఎలాంటి రక్షణ కల్పించలేదని ఆమె ఆరోపించారు. నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నా.. ఏమీ మాట్లాడకుండా పోలీసులు నిర్వాహకులకు వత్తాసు పలికారని ఆమె మండిపడ్డారు.

యువకుడి హత్య కేసులో ఇద్దరి రిమాండ్

● నిందితుల నుంచి కత్తి స్వాధీనం



నిందితుల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

పేట్‌బషీరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం బతుకమ్మబండలోని చింతల చెరువు కట్ట వద్ద ఈ నెల 29న జరిగిన యువకుడిని హత్య కేసులో ఇద్దరు నిందితులను సూరారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...జగద్గిరిగుట్టకు చెందిన మొహమ్మద్ బిలాల్ అలియాస్ బిలాల్ (32)కు బోరబండకు చెందిన సయ్యద్ డానిష్‌తో కొంత కాలంగా కుటుంబ కలహాలు ఉన్నాయి. ఈ క్రమంలో డానిష్‌ను కడతేర్చాలని నిర్ణయించుకొని బిలాల్ ఒక కత్తిని కొనుగోలు చేసి ఇంట్లో దాచిపెట్టాడు. డానిష్ ఈ నెల 29న బిలాల్‌కు ఫోన్ చేసి తాను సూరారం కట్టమైసమ్మ చెరువు వద్ద ఉన్నానని, అక్కడికి రమ్మని పిలిచాడు. అయితే, అతడిని చంపేందుకు అదును కోసం ఎదురు చూస్తున్న బిలాల్ తన స్నేహితుడు మొహమ్మద్ అస్లాం అలియాస్ అస్లాం (28)ను వెంటపెట్టుకొని కట్టమైసమ్మ చెరువు వద్దకు వెళ్లాడు. ముగ్గురూ కలిసి కారులో సుమారు 10 గంటల సమయంలో దేవేందర్‌నగర్‌లోని బతుకమ్మ బండ, చింతల చెరువు కట్టపైకి చేరుకున్నారు. డానిష్ తన కారులో తెచ్చిన ఫుల్‌బాటిల్ మద్యం ను ముగ్గురూ కలిసి తాగారు. మద్యం తాగుతున్న సమయంతో డానిష్‌కు బిలాల్‌కు మధ్య మాటా మాటా పెరిగి గొడవ మొదలైంది. అదును కోసం ఎదురు చూస్తున్న బిలాల్ తన వెంట తెచ్చుకున్న జాంబియా కత్తితో డానిష్‌పై దాడి చేసి, విచక్షణారహితంగా పొడిచాడు. డానిష్ ఇంకా చావలేదని బిలాల్ చేతిలోని కత్తిని అస్లాం కత్తిని తీసుకొని అతను కూడా పొడిచాడు. కొన ఊపిరితో ఉండటంతో పక్కనే ఉన్న సిమ్మెంట్ దిమ్మను తలపై వేసి చంపేశారు. ఆ తర్వాత బిలాల్, అస్లాంలు అక్కడ నుంచి పరారయ్యారు. నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు దుస్తులు, కారును స్వాధీనం చేసుకొని, ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, సూరారం సీఐ భరత్ కుమార్ పాల్గొన్నారు.

ఇల్లు అద్దెకు కావాలని వచ్చి.. మహిళ గొలుసు, చెవి రింగులు దోపిడీ

● నిందితుల అరెస్టు.. సొత్తు స్వాధీనం

పేట్‌బషీరాబాద్, మే 31(ఆంధ్రజ్యోతి): ఇల్లు అద్దెకు కావాలని వచ్చిన ఇద్దరు దుండగులు ఇంటి యజమానురాలి మెడలోని మూడు తులాల బంగారు గొలుసు, చెవి రింగులను దోచుకెళ్లారు. ఇద్దరినీ పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. శనివారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లాకు చెందిన నీరుడి సతీష్ (32), మేడ్చల్‌కు చెందిన గోల్కొండ ప్రమోద్‌కుమార్ బంధువులు. ఈజీగా డబ్బులు సంపాదించేందుకు చోరీలు చేయాలని పథకం వేసి రెక్కీ నిర్వహించారు. మేడ్చల్ జిల్లా దేవర యాంజాల్ గ్రామంలో ఒంటరిగా ఉన్న మహిళను అద్దెకు ఇల్లు కావాలని అడిగారు. ఇల్లు చూపించిన మహిళ అద్దె రూ. 6 వేలు ఉంటుందని చెప్పింది. ఇద్దరూ మంచి నీళ్లు కావాలని అడగడంతో ఆమె నీళ్లు తెచ్చేందుకు లోపలికి వెళ్తుండగా, ఆమెను వెండించిన వారు తలుపులు వేసి.. ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసు, చెవి రింగులు బలవంతంగా లాక్కెళ్లారు. ఈ క్రమంలో మహిళకు గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో ఇద్దరు దొంగలను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి బంగారం, బైక్, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. కాగా, ప్రమోద్ కుమార్‌పై గతంలో ఒక కేసు ఉందన్నారు. కార్యక్రమంలో పేట్‌బషీరాబాద్ ఏసీపీ బాలాగంగిరెడ్డి, సీఐలు విజయ్‌వర్ధన్, బాల్‌నాయుడు, డీఐలు విజయ్, అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.



జలమండలి ఉద్యోగులతో జీఎం అశోక్

సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించా

● జలమండలి జీఎం అశోక్

పేట్‌బషీరాబాద్, మే 31(ఆంధ్రజ్యోతి) : మీ అందరి సహకారంతో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించానని ఉద్యోగ విరమణ పొందిన జలమండలి జీఎం అశోక్ అన్నారు. శనివారం రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీహెచ్‌సీ కాలనీలోని కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో జీఎం అశోక్ ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సీజీఎం నారాయణ ఉద్యోగులతో కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో తాను ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 11 నెలలు అవుతోందని, వేసవి కాలంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు కృషి చేశానని అన్నారు. కార్యక్రమంలో డీజీఎంలు రాజేష్, రవి, వికాస్, ఎస్.ఒ అశోక్ కుమార్, మేనేజర్లు, ఎలక్ట్రికల్ మేనేజర్లు పాల్గొన్నారు.



రాణి అహల్యాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రగతినగర్‌వాసులు

ఘనంగా రాణి అహల్యాబాయి జయంతి

నిజాంపేట్, మే 31 (ఆంధ్రజ్యోతి): లోకమాత రాణి అహల్యాబాయి హోల్కర్ జయంతిని ప్రగతినగర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి స్థానికులు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత దేశ చరిత్రలో అహల్యాదేవి ఒక శక్తివంతమైన మహిళ అని కొనియాడారు. ఆమె అకుంఠిత దీక్షాతత్పరత, కర్తవ్య నిర్వహణ దూరదృష్టి సాటిలేనివని అన్నారు. ఆమె తన 33 ఏళ్ల పరిపాలనలో ఎన్నో ఒడిదుకులను ఎదుర్కొని, హిందుత్వం కోసం నిలబడ్డ ధీశాలి అని కొనియాడారు. కార్యక్రమంలో శ్యామ సుందరి, శిల్ప, లత, మోక్షశ్రీ, భారతి, స్వాతి, పద్మ, సహస్ర కళ్యాణి, డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, లక్ష్మా రామారావు, రచ్చ చక్రధర్ తదితరులు ఉన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన వారితో సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ గజరావు భూపాల్ తదితరులు

సైబరాబాద్‌లో ఆరుగురు పోలీసుల ఉద్యోగ విరమణ

హైదరాబాద్ సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి):సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల విధులు నిర్వహిస్తున్న ఆరుగురు ఉద్యోగులు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ గజరావ్ భూపాల్‌లు ఉద్యోగులను సన్మానించి, వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన ప్రయోజనాల పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు శేష జీవితాన్ని కుటుంబం, బంధు,మిత్రులతో సంతోషంగా గడుపుతూనే సమాజానికి తమ వంతు సేవలను అందిచాలన్నారు. పోలీసు శాఖలో మీరు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఎస్ఐ ఎం.రవీందర్ (కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పీఎస్), ఎస్ఐ జి.కుమార స్వామి (సూరారం పోలీస్ స్టేషన్), ఎస్ఐ ఎం.మక్బూల్ పాషా (మియాపూర్ ట్రాఫిక్ పీఎస్), ఏఆర్ఎస్ఐ జి.ప్రతాప్‌రెడ్డి (సీఏఆర్), హెడ్‌కానిస్టేబుళ్లు బి.వెంకట సత్యనారాయణ, బి.వెంకన్న (సీఏఆర్) ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మమతా అకాడమీ ఆస్పత్రి సిబ్బంది

పొగాకు వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన

నిజాంపేట్, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని బాచుపల్లిలోని మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆస్పత్రిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరంగవరంలోని గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రం, కుత్బుల్లాపూర్‌ని అర్బన్ శిక్షణా కేంద్రంలో పొగాకు వాడకం వల్ల వచ్చే ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. పొగాకు రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మమతా డెంటల్ కాలేజీ డిప్యూటీ సూపర్‌వైజర్, డెంటల్ విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణలో అందరూ పాల్గొనాలి

● నిజాంపేట్ కమిషనర్ సాబేరు అలీ

నిజాంపేట్, మే 31 (ఆంధ్రజ్యోతి): జూన్ 2న నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తామని కమిషనర్ సాబేరు అలీ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ మహిళలు, పాఠశాల పిల్లలు, యువతీ యువకులందరూ పాల్గొనాలని కమిషనర్ కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా స్టాళ్లను ఏర్పాటు చేయడంతో పాటు మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'బస్సు సర్వీసును పునరుద్ధరించండి'

అల్లాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్‌లోని మోతీనగర్, కబీర్ నగర్‌ల్లో బస్ షెల్టర్ నిర్మించడంతో పాటు బోరబండ నుంచి వరంగల్ జిల్లా తొర్రూర్‌కు బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు బొమ్మగని సతీశ్‌గౌడ్ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం కూకట్‌పల్లి ఏ బ్లాక్ మాజీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్రతో కలిసి ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యను పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ మార్కెట్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

శుభకార్యానికి వెళ్లొచ్చేలోగా ఇంట్లో చోరీ

గాజులరామారం, మే 31 (ఆంధ్రజ్యోతి): ఇంటికి తాళం వేసి శుభకార్యాలయానికి వెళ్లొచ్చేసరికి దొంగ ఇంట్లో చొరబడి మూడు సెల్‌ఫోన్లు, ఒక రింగ్‌ను ఎత్తికెళ్లాడు. పోలీసుల కథనం ప్రకారం.. సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మెట్కాన్‌గూడలోని ఎలిగ్నెసి అపార్టుమెంట్‌లో నివాసముంటున్న రోహిత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శుభకార్యానికి వెళ్లి శుక్రవారం రాత్రి తిరిగి వచ్చారు. తలుపు తీసి భార్య లోపలికి వెళ్లగా, రోహిత్‌రెడ్డి బయట వేరే వ్యక్తితో మాట్లాడుతున్నాడు. అప్పటికే ఇంట్లో చొరబడ్డ దొంగ మూడు సెల్‌ఫోన్లు, ఒక ఉంగరం ఎత్తికెళ్లాడు. ఈ మేరకు రోహిత్‌రెడ్డి శనివారం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.